# 5

# క్రీస్తు: పాపుల స్నేహితుడు

బహుశా యూదీయ మతసంబంధమైన నాయకులు యేసులో కనుగొనిన అత్యంత గొప్పదైన పొరపాటు వాస్తవమునకు ఆయన యొక్క అత్యంత గొప్పదైన సంపదయై యుండెను. ప్రభువు గూర్చి వారి దృష్టికి బహు అతి వ్యతిరేకార్థకమైనదై యుండిన విషయము మనకు ఎంతో గొప్ప నిర్మాణాత్మకమైన వివరమై యున్నది. వారు ఆయనలో కనుగొనిన "తప్పు" సరిగ్గా మనము ఆయనను ప్రేమించుటకు గల సకారణమై యున్నది: యేసు పాపుల స్నేహితుడై యుండెను. ఆయనను ఈ విధముగా చిత్రీకరించు విషయాలను లూకా వ్రాసిన సువార్తలో మనము ఐదు వాక్యభాగాలలో నుండి పరిశీలించుదాము.

1. *లూకా 5:29-32* (మత్తయి 9:10-12; మార్కు 2:15-17 కూడా చూడుము). మత్తయి ఆయనను వెంబడించుచుండు శిష్యుడై యుండవలెనని యేసు అతనిని పిలిచిన తరువాత, "ఇదిగో సుంకరులును పాపులును అనేకులు వచ్చి ఆయన యొద్దను ఆయన శిష్యుల యొద్దను కూర్చుండిరి" అని మనకు తెలియజెప్పబడుచున్నది (మత్తయి 9:10). ఇట్టి సందర్భములో పరిసయ్యులు ఆయనను చులకనగా చూచినప్పుడు, "రోగులకే గాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు" అని ఆయన వారికి ప్రత్యుత్తరమిచ్చాడు (లూకా 5:31).

2. *లూకా 7:34.* "మనుష్యకుమారుడు తినుచును, త్రాగుచును వచ్చెను గనుక మీరు, 'ఇదిగో వీడు తిండిపోతును మద్యపానియు, సుంకరులకును పాపులకును స్నేహితుడు!' అనుచున్నారు" అని యేసు మత సంబంధమైన నాయకులతో చెప్పాడు, ఈ అపనిందలోని మొదటి భాగమునకు - ఆయన తిండిపోతు మరియు మద్యపాని అను ఆరోపణకు - యేసు నిర్దోషియని వాదించియుండును. రెండవ భాగము విషయంలో, ఆయన దోషియని వాదించుటకు ఇష్టపడుచుండెను! ఆయన నిజముగా సుంకరులకును పాపులకును స్నేహితుడై యుండెను!

3. *లూకా 7:36-50.* ఈ వాక్యభాగములో, ఆయన రెండు విధములైన పాపులకు స్నేహితుడై యున్నాడని యేసు నిరూపించుచుండెను:

> పరిసయ్యులలో ఒకడు తనతో కూడ భోజనము చేయవలెనని ఆయననడిగెను. ఆయన ఆ పరిసయ్యుని యింటికి వెళ్లి, భోజనపంక్తిని కూర్చుండగా ఆ ఊరిలో ఉన్న పాపాత్మురాలైన యొక స్త్రీ, యేసు పరిసయ్యుని యింట భోజనముకు కూర్చున్నాడని తెలిసికొని, యొక బుడ్డిలో అత్తరు తీసికొనివచ్చి వెనుకతట్టు ఆయన పాదములయొద్ద నిలువబడి, యేడ్చుచు కన్నీళ్లతో ఆయన పాదములనుతడిపి, తన తలవెండ్రుకలతో తుడిచి, ఆయన పాదములను ముద్దుపెట్టుకొని, ఆ అత్తరు వాటికి పూసెను. ఆయనను పిలిచిన పరిసయ్యుడు అది చూచి - ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగియుండును; ఇది పాపాత్మురాలు అని తనలో తాననుకొనెను (లూకా 7:36-39).

స్పష్టంగా, యేసు పాపాత్మురాలైన ఈ స్త్రీ యొక్క స్నేహితుడై యున్నాడని నిరూపించాడు. ఈ స్త్రీ ఆయన యెడల ప్రదర్శించిన ప్రేమకును అతిథేయుడైనవాడు అశ్రద్ధ చేసిన ప్రేమకును

గల తారతమ్యమును యేసు చూపించాడు. "నీ పాపములు క్షమింపబడియున్నవి" అని ఆయన ఆ స్త్రీతో చెప్పాడు (లూకా 7:48). పరిసయ్యుడు ఈ పాపపు స్త్రీ యొక్క స్నేహితుడు కాడు, కానీ యేసు ఆమె స్నేహితుడై యుండెను! యేసు దురహంకారియైన ఈ పరిసయ్యునికి సహితము స్నేహితుడై యుండెను గనుక అతడు సత్యమును అర్థంచేసికొనునట్లు ఆయన అతనికి సహాయము చేయుటకు ప్రయత్నించాడు.

4. *లూకా 15:1, 2.* "ఒకప్పుడు సమస్తమైన సుంకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా పరిసయ్యులును శాస్త్రులును అది చూచి – ఇతడు పాపులను చేర్చుకొని వారితోకూడ భోజనము చేయుచున్నాడని చాల సణుగుకొనిరి" అని మనము చదువుచున్నాము (లూకా 15:1). తత్ఫలితంగా, "పరిసయ్యులును శాస్త్రులును అది చూచి, 'ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని' చాలా సణుగుకొనిరి" (లూకా 15:2). ఈ సందర్భములో యేసు, పోగొట్టుకొనబడిన వస్తువులకు సంబంధించిన ఉపమానములను వారికి ఉద్బోధించుచు, పాపులను ఆయన మాత్రమే కాదు, కానీ దేవుడు కూడా వారిని ప్రేమించుచున్నాడను సత్యమును ఉదాహరణంగా చిత్రీకరించాడు. కాబట్టి, ఆయనను విమర్శించుచుండినవారు వాస్తవమునకు ఆయన చూపించిన మాదిరిని అనుసరించుచుండినవారై యుండవలసి యుండినదను అంతర్భావమును, ఆయన వ్యక్తం చేసాడు.

5. *లూకా 19:1-10.* మరొకసారి, యేసు భోజనం చేయుటకు జక్కయ్య, సుంకపు గుత్తదారుడు, ఇంటికి వెళ్లాడు. అప్పుడు లోలోపల సణగుకొనుచుండిన ప్రజలు, "ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బసచేయ వెళ్లెను" అంటూ మరొకమారు ఆయనకు విరోధముగా మాటలాడసాగారు (లూకా 19:7). అప్పుడు యేసు, "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను" అని వారితో అన్నాడు (లూకా 19:10).

యేసు పాపులతో కలిగియుండిన స్నేహము ఈనాడు పరిశుద్ధులకును పాపులకును అవసరమైయున్న అంతస్సూచనలు కలిగియున్నది.

## యేసును వెంబడించువారు పాపుల స్నేహితులై యుండవలెను

యేసు పాపుల స్నేహితుడై యుండినందు వలన మరియు క్రైస్తవులు ఆయన చూపించిన మాదిరిని అనుసరించవలసినవారై యున్నారు గనుక, మనము కూడ అదేవిధంగా పాపుల స్నేహితులమై యుండవలసి యున్నది. కృపచేతనే ఉచితముగా రక్షింపబడినవారు వెలుపలికి వెళ్లి ఇంకను వారి పాపములలోనే సతమతమౌతున్న వారితో స్నేహము చేయవలెను.

క్రైస్తవులముగా మనము, లోకములోని ఇతర ప్రజలతో సంబంధం లేకుండా విడిగా జీవించము మరియు జీవించకూడదు. మన రక్షకుని వలెనే, మనము కూడ నశించినవారిని వెదకి రక్షణలోనికి నడిపించాల్సి ఉన్నది (లూకా 19:10). నశించుచున్న వారితో మనము సంబంధము పెట్టుకోనంత వరకు మనము ఈ ఉద్దేశమును ఎన్నటికిని నెరవేర్చజాలము, ఈ హేతువునుబట్టి, పాపులతో స్నేహమును అభివృద్ధి చేసికొనుచు ఇతరులను కలిసికొనునట్లు మార్గములను వెదకుటకు మనము ప్రయత్నించవలెను. అవసరవమైన చర్యలను చేపట్టుట ద్వారానే మనము వారిని కలిసికొనగలము, వారికి తోడ్పడగలము, మంచి విషయములో మనము వారి ప్రభావితము చేయగలము. మరియు, చివరకు, వారు ప్రభువును కనుగొనునట్లు

సహాయము చేసినవారమౌదుము.

సహజంగానే, పాపులతో మనము ఏర్పరచుకొను సాంగత్యము మనలను పాపిష్ఠి పనులలోనికి నడిపించకుండునట్లును (1 థెస్సలొనీకయులకు 5:22), చెడు సహవాసముల చేత అవినీతిపరులము కాకుండునట్లును (1 కొరింథీయులకు 15:33), లేక శోధనలో పడవేయబడకుండునట్లును (గలతీయులకు 6:1) మనము తగు జాగ్రత్తపరులమై యుండవలెను. ఈ మినహాయింపులతో, క్రైస్తవులు స్వనీతిపరులవలె ఎవరితోను నాకు ఎటువంటి సంబంధం లేదన్నట్లు పాపులకు దూరంగా ఉండకూడదు.

నా అనుభవంలో, పాపులతో స్నేహం చేయుట ద్వారా సంఘము సాధారణంగా మంచి పనే చేయుచున్నది. నేనెరిగిన విశ్వసనీయమైన క్రైస్తవులు వారు జీవించుచుండిన సమాజములలో ప్రధాన సామాజికాభివృద్ధి పాత్రలు వహించారు మరియు అందరితో, నానా విధ మత సంబంధమైన ఒప్పింపులు గలవారితో మరియు పాపులై యున్నారని పేరుగాంచిన వారితోను, మంచి స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకొన్నారు. క్రైస్తవులు స్వనీతిపరులై యుండి పాపులు వారి స్నేహమునకును తాపత్రయమునకును అర్హులుకారని వారితో భిన్నంగా వ్యవహరించుచున్నారనే దృక్పథము, కేవలము శుద్ధ తప్పు అని నేను నమ్ముదును!

క్రైస్తవులు ఈ ఆదర్శమునకు సరిపడునట్లుగా జీవించుచున్నను, లేక జీవించకున్నను, ఈ ఆదర్శం మాత్రం యింకను నిలిచియున్నది. మన ప్రభువువలెనే, మనము కూడ పాపులకు స్నేహితులమై యుండవలెను.

### పాపులు రక్షింపబడవలెనని యేసు నేడే వారిని ఆహ్వానించుచున్నాడు

యేసు పాపుల స్నేహితుడై యుండెనను వాస్తవము ఎన్నడును క్రైస్తవులుకాని వారికిని కూడా ఎంతో ప్రాముఖ్యమైన విషయమై యున్నది. యేసు ఇహమందున్నప్పుడు పాపుల స్నేహితుడై యుండినట్లుయితే, నేడు సహితము ఆయన పాపుల స్నేహితుడుగానే నిలిచియున్నాడు. ఆయన “నిన్న మరియు నేడు మరియు యుగయుగములు ఒక్కటే రీతిగా ఉన్నాడు” (హెబ్రీయులకు 13:8). కాబట్టి, నీవొక పాపివైనట్లయితే, ఆయన నీకు స్నేహితుడై యున్నాడు! పాపుల కొరకు ఆయన మొదటి శతాబ్దములో, ఏమి చేసాడో దానినే ఆయన నేడు నీ కొరకు కూడా చేయును! ఆయన నీకు కనీసము ఐదు విధాలుగా స్నేహితుడై యుండగలడని లేఖనములు సెలవిచ్చుచున్నవి.

### 1. యేసు పాపుల స్నేహితుడు గనుక, ఆయన నిన్ను అంగీకరించుచున్నాడు.

ఆయన వారితో కలిసి భోజనము చేసిన సుంకపు గుత్తదారులను మరియు పాపులను అంగీకరించినట్లే నిన్ను కూడా అంగీకరించును. ఏదిఏమైనా, ఆయన వ్యభిచారములో పట్టబడి ఆయన యెదుటికు తీసికొనిరాబడిన స్త్రీ యొక్క పాపమును అలక్ష్యముచేయనట్లే నీ పాపమును కూడా ఆయన అంగీకరించడు. *మనము ఈ విలక్షణమును సరిగా అర్థంచేసికొనవలెను: యేసు పాపులను అంగీకరిస్తాడు, కానీ ఆయన వారి పాపములను ఆమోదించడు.*

యేసు పాపులను అంగీకరించుచున్నాడు అనంటె ఆయన పాపములను పట్టించుకొనడని కొందరనుకొనుచున్నట్లు అగుపించుచున్నది. ఇది సరైన అవగాహన కాదు! వ్యభిచారములో పట్టబడిన స్త్రీ తన ఇంటికి వెళ్లిన తరువాత ఇకను పాపము చేయకూడదని హెచ్చరింపబడి

పంపివేయబడినది. యేసు ఆయన యొద్దకు వచ్చు ఏ పాపికైనను ఈనాడు సహితము ఇవే మాటలు చెప్పుచున్నాడు: "ఇకను పాపము చేయకుము!" యేసు పాపము విషయంలో పరుషమైనవాడై యుండెను! యోహాను 8:24 ప్రకారము, ఆయనయందు విశ్వసించనివారు వారి పాపములలోనే మరణించుదురని ఆయన సెలవిచ్చాడు. మీ పాపము, మిమ్మును చంపును, అని యేసు చెప్పాడు. యేసునకు, నీ పాపము అంగీకారముకాని పోకడయై యున్నాది.

యేసు నీ పాపమును అంగీకరింపకపోయినప్పటికిని, ఆయన నిన్ను నీవున్నపాటుననే ఒక వ్యక్తిగా అంగీకరించును. శాస్త్రులు మరియు పరిసయ్యులు పాపులు వ్యక్తులు కారన్నట్లుగా, "శరీరములు - లేనివారుగా" వారిని దృష్టించుచు నీతిమంతులు వారితో సంబంధములు పెట్టుకొనలేరని ఎంచారు. వారు ఒకానొకప్పుడు భారత దేశంలో నెలకొని యుండిన కులమత వ్యవస్థ ప్రకారము "అంటరానివారు" అని ఎంచబడిన వారివలె ఉండిరి. దీనికి తారతమ్యముగా, యేసు వారిని నిజమైన వ్యక్తులుగాను ప్రాముఖ్యమైన ప్రజలుగాను పరిగణించాడు. యేసు దృష్టిలో నీవు కూడా అలాగే పరిగణింపబడుచున్నావు! యేసునకు నీవు ఎంతో విలువైనవాడవు మరియు ముఖ్యమైనవాడవై యున్నావు; నీవు "ఒకరు" అయియున్నావు.

ఇంతేగాక, నీవు యేసునకు ముఖ్యమైనవాడవై యుండుటకు లేక ఆయన చేత ప్రేమించబడుటకు నీవు "మంచి" వాడవయ్యేంత వరకు నీవు వేచియుండాల్సిన అవసరం లేదు! "దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే, క్రీస్తు మనకొరకు చనిపోయెను" అని పౌలు వ్రాస్తున్నాడు (రోమీయులకు 5:8). నీవు పాపివై యన్నప్పటికిని, పాపివైయున్నప్పుడు, క్రీస్తు నీ కొరకు మరణించాడు.

## 2. యేసు పాపుల స్నేహితుడు గనుక, ఆయన నీ జీవితమును ఉత్తమమైనదానిగా చేయగలడు.

యేసు పాపులను - ఉదాహరణకు యోహాను 4వ అధ్యాయంలో వ్రాయబడినట్లు బావి యొద్ద ఆయన సమరయ స్త్రీని కలిసికొనుట, లూకా 19లో వ్రాయబడినట్లు ఆయన జక్కయ్యను కలిసికొనుట, యోహాను 8వ అధ్యాయంలో వ్రాయబడినట్లు అత్తరుతో ఆయనను అభిషేకించిన స్త్రీని ఆయన కలిసికొనుట - ఎదుర్కొనినందు వలన పాపుల జీవితములు మారకుండా ఎన్నడును మునపటివలెనే ఉండలేదని నేను నమ్ముచున్నాను. అటుతరువాత జీవితమును ఎదుర్కొనుటకును, నీతిమంతముగా జీవించుటకును, దేవునిని సంతోష పర్చుటకును వారు అత్యుత్తమంగా ఆయత్తపర్చబడినారని, నేననుకొంటాను.

యేసు ప్రభావము పాపులపై పడిన వివరము గూర్చిన ఆసక్తికరమైన దృష్టాంతము ఆయన గెరాసేనుల దేశములో దయ్యము పట్టిన వానిని ఎదుర్కొనిన సంఘటనలో మనకు కనబడును (లూకా 8:26-39). అనేక దయ్యములు పట్టినవాడు యేసును కలిసికొన్నాడు. ఈ దయ్యములు వాని జీవితమును బహు దుర్భలము చేయుచుండినవి. వానిని ఎవరును అదుపుచేయలేకపోయారు; వాడు ఎటువంటి వస్త్రములనైను ధరించలేదు మరియు సమాధులలో నివసించుచుండెను. వాని జీవితమునకు, వ్యక్తిగతంగానైతేనేమి మరొకరి విషయములోనైతేనేమి, అర్థమే లేదు లేక విలువేలేదు. యేసు ఆ ద్యయములను పందుల మందలోనికి వెళ్లగొట్టాడు. ఆ పందులు కొండ దిగువగా పరుగెత్తి సముద్రములో

పడి మునిగిపోయి చచ్చిపోయినవి. దయ్యము పట్టినవానిని ఎరిగియుండిన నగరవాసులు "దయ్యములు వదలిపోయిన మనుష్యుడు, బట్టలు కట్టుకొని, స్వస్థచిత్తుడై, యేసు పాదముల యొద్ద కూర్చుండుట చూచి భయపడిరి" (లూకా 8:35). దయ్యముపట్టిన వాని జీవితములో యేసు జోక్యము కలుగజేసికొని నందువలన వానిలో ఎంత గంభీరమైన మార్పు వచ్చినది కదా! వాడు "సామాన్య స్మృతిలో లేని" వాడై (పిచ్చివాడై) యుండెను; ఇప్పుడు సరైన స్మృతిలో (పిచ్చి/భ్రమ లేని స్థితిలో) ఉన్నాడు. వాడు దౌర్భాగ్యుడై యుండెను; ఇప్పుడు సంతృప్తిగలవాడై యున్నాడు.

యేసు వానికి చేసిన విషయము ఆయన ప్రతి ఒక్కరి విషయములో చేయగల కార్యమునకు ఒక చక్కని దృష్టాంతమై యున్నది! ముక్కలుగా బ్రద్దలైనయున్న నీ జీవితమును కూడగట్టుకొని చక్కదిద్దుకొనుటకు ఆయన నీకు సహాయము చేయును. పాపము యొక్క ఫలితములన్నియు నిరర్థకము చేయబడకపోయినప్పటికిని, నీ జీవితమును, దానికొక దయనీయమైన ప్రారంభమున్నప్పటికిని, దానిని నీవు సరిదిద్దుకొనగల సామర్థ్యమును ఆయన నీకు సమకూర్చును.

నమ్మకమైన క్రైస్తవుడు, దేవుని చిత్త ప్రకారము జీవించుటకు ప్రయాసపడుచున్నవాడు, అత్యంత ఆనందభరితమును, సంపూర్ణమును, అత్యంత సమృద్ధియైన జీవితము జీవిస్తాడు. అతడు/ఆమె ఉత్తమమైన కుటుంబ సభ్యులు, ఉద్యోగస్థులు లేక యజమానులు, మరియు సమాజములోని పౌరులలో ఉన్నాడు/ఉన్నది. వారికి పాపముల వలన కలిగిన గాయములను యేసు బాగుచేస్తాడు మరియు సంతోషము మరియు ఆనందభరితమునైన జీవితమును అనుగ్రహిస్తాడు.

### 3. యేసు పాపుల స్నేహితుడు గనుక, ఆయన నీకు తన క్షమాపణ హస్తమును అందించుచున్నాడు.

నీ జీవితములోని సమస్య అది ఎంత పెద్దదైనా, ఆ సమస్య మొత్తంగా గుర్తింపబడకపోయినప్పటికిని, యేసు దాని గూర్చి తగు శ్రద్ధ వహిస్తాడు. అది పాపమునకు సంబంధించిన సమస్యయై యున్నది!

ఈ విషయంలో, మరి ముఖ్యంగా, యేసు పాపుల స్నేహితుడై యున్నాడు. ఆయన ఒక అసమానమైన రీతిలో పాపుల స్నేహితుడై యున్నాడు! ఒకరు మనకు విరోధముగా పాపము చేసినప్పుడు, అతడు మన యెడల చేసిన తప్పును మనము క్షమించవచ్చును, కానీ వాని పాపము దేవుని యెడల చేసిన తప్పును క్షమించలేము. దేవునికి విరోధముగా చేయబడిన పాపములను దేవుడు మాత్రమే క్షమించగలడు – ఆ మాటకొస్తే, ప్రతి పాపము ఆయనకు విరోధముగా చేయబడును! ఏదిఏమైనా, దేవునికి విరోధముగా చేయబడిన పాపములను క్షమించుటకు యేసునకు అధికారము కలదు, ఏలయనగా యేసు దేవుడును మరియు మానవుడునై యున్నాడు (మార్కు 2:7).

ఆయనను అత్తరుతో అభిషేకించిన స్త్రీ పాపమును, వ్యభిచారములో పట్టబడి ఆయన యెదుటికి తీసికొనిరాబడిన స్త్రీ పాపమును యేసు క్షమించాడు. ఆయన వీరందరి పాపములను క్షమించియున్నట్లయితే, ఆయన నీ పాపములను సహితము క్షమిస్తాడు.

పాపము నిన్ను దేవుని నుండి వేరు చేసినది. పాపము వలన నీవు దేవునికి శత్రువయ్యావు.

అది నిన్ను దేవుని ఉగ్రతకు గురిచేసినది. యేసు పాపమును తీసివేయును; ఆయన పాపమును తుడిచివేయును. ఆయన పాపమునకు ప్రాయశ్చిత్తము చేసాడు. “అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు” అని ఎఫెసీయులకు 2:13 సెలవిచ్చుచున్నది. సహజంగానే, మనము యేసు సమకూర్చు క్షమాపణ పొందుకొనుటకు సముచితంగా ప్రతిస్పందించవలెను.

క్షమాపణ పొందుటకు ఏమి అవసరమై యున్నది? మొదటిదిగా, నీకు క్షమాపణ అవసరమున్నదని నీవు తెలిసికొనవలెను: నీవొక పాపివని నీవు ఒప్పుకొనవలెను, మరియు, నీవు పాపివి గనుక, నీవు నశించియున్నావు! రెండవదిగా, నిన్ను రక్షించగలవాడు మరియు నిన్ను రక్షింపగోరుచున్నవాడు ఒకరున్నారని నీవు అర్థంచేసికొనవలెను: ఆయనే యేసు, పాపుల స్నేహితుడైన యేసు! పాపమను జిగటగల ఊబిలోను పెంటకుప్పమీదను పడియున్న నిన్ను లేవనెత్తి మహిమాన్వితమైన ఆయన రాజ్యము వెలుగులోనికి నిన్ను తీసికొని వచ్చుటకు ఆయన నీ దిశగా జాలిగల తన హస్తమును చాచుచున్నాడు! మూడవదిగా, నీవు ఆయన స్నేహితుడవగునట్లు ఆయన ఆజ్ఞలకు నీవు లోబడుచు, నిన్ను రక్షింపవలెనని తీవ్రమైన వాంఛగల ఆయన నిన్ను రక్షించునట్లు నీవు అనుమతించవలసి యున్నది! నీ పాపముల గూర్చి పశ్చాత్తాపపడుము (లూకా 13:3) మరియు పాపక్షమాపణ కొరకైన బాప్తిస్మము పొందుము (మత్తయి 28:19, 20; అపొస్తలుల కార్యము 2:38).

### 4. యేసు పాపుల స్నేహితుడు గనుక, ఆయన నీతో కూడా నిలిచియుండును.

యేసు పరలోకమునకు ఆరోహణుడైనప్పటికిని, ఆయన తన అపొస్తలులతో కూడా నిలిచియుండినాడు. “నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను” అని ఆయన వారితో చెప్పడు (మత్తయి 28:20). యేసు స్వార్థపరమిత్రుడు కాదు; మన జీవితాలు అంతా ఆహ్లాదకరంగా సాగిపోతున్నప్పుడు మాత్రమే మనతో స్నేహంగా ఉండేవాడు కాదు. యేసు ఎల్లవేళలందును మన స్నేహితుడై యున్నాడు: ఆరోగ్యములో మరియు అనారోగ్యములోను, సౌభాగ్యసమృద్ధిలో మరియు అష్టదారిద్ర్యములోను, మనము మంచివారమై యున్నప్పుడు మరియు మనము పాపులమును స్వార్థపరులమునై యున్నప్పుడు సహితము ఆయన మన స్నేహితుడై యున్నాడు.

యేసు ఎల్లవేళలందును మన స్నేహితుడై యున్నాడు, ఆయన మనలను శ్రద్ధతో చూచుకొనుటకు, మనకు సహాయము చేయుటకు, గాయపడిన మన హృదయములను బాగు చేయుటకు, మనలను క్షమించుటకు, మనకు మేలు చేయుటకు ఏర్పరచబడి యున్నాడు. ఆయన మనకు అనుగ్రహించు ఆశీర్వాదములను మనము పొందుకొనకపోవుటకు గల ఒకే ఒక ప్రతిబంధకమేమనగా మనలను ఆశీర్వదింపవలెనని ఆశించు ఆయనను అనుమతించుటకు బదులుగా మనము చూపించు నిరాకరణమై యున్నది (మత్తయి 23:37–39 చూడుము). ఆయన మన స్నేహితుడై యుండగోరుచున్నాడు, అట్లయినను ఆయనను అనుమతించుటకైనా వద్దనుటకైనా ఆ ఎంపిక మనకే వదిలిపెట్టబడినది. ఆయన స్నేహమును తృణీకరించుటకు మనకు స్వేచ్ఛ ఉన్నది.

మనము ఆయన స్నేహితులమై యుండుటకు మనమేమి చేయవలెను? “నేను మీ కాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు” అని యేసు

చెప్పాడు (యోహాను 15:14). ఆయన ఆజ్ఞాపించిన ప్రకారము లోబడుట ద్వారా, మనము ఆయన శిష్యులమౌదుము, ఆయన స్నేహితులమౌదుము. ఆయన చిత్తమును నెరవేర్చుట ద్వారా, మనము ఆయన స్నేహితులనుగా నిలిచియుందుము, ఆయన మనలను మానక ఆశీర్వదించుచుండును. మనము ఆయన శిష్యులమై యున్నప్పుడు, మన స్నేహితుడైన యేసు మనలను బలపర్చును, మనకు సహాయము చేయును, మనకు అధికారమిచ్చును, మరియు – అత్యంత ప్రాముఖ్యమైనది – మనలను క్షమించును.

**5. యేసు పాపుల స్నేహితుడు గనుక, ఆయన నీకు నిత్యజీవము నిచ్చుచున్నాడు.**

సిలువ మీద, యేసు దొంగ వైపు చూస్తూ – పాపియైనవాడు – "నేడు నీవు నాతో కూడా పరదైసులో నుందువు" అని చెప్పాడు. యేసు ఆ దొంగను రక్షించి వానికి నిత్య జీవము నియ్యగలిగినట్లయితే, ఆయన నీవంటి మరియు నావంటి పాపులను కూడా రక్షింపగలడు. వాస్తవమునకు, యేసు ఆయన స్నేహితులకు ఒక గొప్ప బహుమానాన్ని వాగ్దానం చేసాడు: ఆయన ఈ విధంగా సెలవిచ్చాడు,

> మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములుకలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును (యోహాను 14:1–3).

యేసు స్నేహితులు నిత్యత్వమును ఆయనతో పరలోకములో గడుపుదురు! దీని కొరకు ఎదురు చూచుట అదెంత ఆశ్చర్యకరమైన అదనపు ప్రత్యేకార్హత కదా!

### ముగింపు

మనమందరమును పాపము చేసియున్నాము (రోమీయులకు 3:23)! ఇదొక వాస్తవమే అయినప్పటికిని మన స్నేహితుడై యుండుటకు ఇష్టపడువారు మనకు ఒకరు అత్యావశ్యకమై యున్నారు. యేసు ఈ అవసరమును తీర్చుచు మనకు రక్షణను ఉచితముగా అనుగ్రహించుచున్నాడు.